రాగం :
తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి
సంగీతం :
గానం :

# 78. వీరపతాకం ఎగిరిన దేశం

వీరపతాకం ఎగిరిన దేశం - శాంతిదూతగా వెలసిన దేశం

మన మహాత్ముడు నడిచిన దేశం - ప్రపంచతారగ వెలిగే దేశం

గర్వకారణం.. నాదేశం

భారతదేశం.. ఇది బంగరు దేశం

బుద్ధుడు పుట్టిన కర్మభూమిరా - అశోకుడేలిన ధర్మభూమిరా

వీర శివాజీ విజయఖడ్గమై - వైరిమూకలను తరిమిన దేశం

సుభాష్ గర్జనల చెలగిన దేశం - తిలక్ బోధనల పొంగిన దేశం

పూజ్యనేతల అడుగుజాడల - అహింసరవ్వలు రాల్చిన దేశం

పంచశీలకు ప్రగతికేతనం - గంగాకృష్ణల సమన్వయం

కర్షక కార్మిక శ్రేయోశక్తిగ - విశ్వవేదికను నిలిచిన దేశం